ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
# మన ప్రజాప్రతినిధి
తెలుగు దినపత్రిక
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

| సంపటి : 3 | సంచిక :324 | హైదరాబాద్ | గురువారం | సెప్టెంబర్ 17 2026 | పేజీలు : 4 వెల : 2/ |
|---|---|---|---|---|---|

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.

# కల్లూరులో గరుడ యూత్‌కు విగ్రహ దాత

## కొడాలి భాస్కర్ రావు రమణమ్మ, కొడాలి హరీష్ కుమార్ శరణ్య




**-కల్లూరు గ్రామంలో గరుడ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న విగ్రహానికి దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించారు. బిగరుడ యూత్ కోసం విగ్రహాన్ని కొడాలి భాస్కర్ రావు, రమణమ్మ, దంపతులు కొడాలి హరీష్ కుమార్‌శరణ్య దంపతులు దాతలుగా అందజేశారు.**

**-యువతలో ఐక్యతను పెంపొందించడంతో పాటు గ్రామంలో ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహించేందుకు గరుడ యూత్ చేస్తున్న కృషికి దాతలు సహకారం అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.**




మనప్రజాప్రతినిధి //నేరేడుచర్ల, సెప్టెంబర్ 17:కల్లూరు గ్రామంలో యువత భాగస్వామ్యంతో చేపట్టే కార్యక్రమాలకు దాతలు అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. విగ్రహాన్ని అందజేసిన కొడాలి భాస్కర్ రావు, రమణమ్మ దంపతులు,కొడాలి హరీష్



కుమార్‌శరణ్య దంపతులకు గరుడ యూత్ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి, యువతకు సంబంధించిన కార్యక్రమాలకు సహకారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడు చర్ల ఎస్ఐ పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు తదనంతరం గరుడ యూత్ సభ్యులు నేరేడుచర్ల ఎస్సై కు ఘన స్వాగతం పలికారు కార్యక్రమంలో పాల్గొన్నవారు కొడాలి భాస్కరరావు దంపతులు, గరుడ యూత్ సభ్యులు, కల్లూరు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దినపత్రిక

| సంపటి : 3 | సంచిక :324 | హైదరాబాద్ | గురువారం | సెప్టెంబర్ 17 2026 | పేజీలు : 4 వేల : 2/ |
|---|---|---|---|---|---|

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.

## మానసిక ఆరోగ్యానికి ముప్పుగా వాయు కాలుష్యం

- సూక్ష్మ ధూళి కణాలపై హెచ్చరిక
- బలవన్మరణ ఆలోచనల పెరుగుదల
- పర్యావరణ మార్పులపై శాస్త్రవేత్తల దృష్టి
- నివారణ వ్యూహాల్లో కొత్త సూచనలు

సెప్టెంబర్ 16 (మనప్రజాప్రతినిధి) రోజురోజుకి పెరుగుతున్న వాయు కాలుష్యం మానవ ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతోందని ఇప్పటికే అనేక అధ్యయనాలు వెల్లడించగా, తాజాగా మానసిక ఆరోగ్యంపై కూడా దీని ప్రభావం ఆందోళనకర స్థాయిలో ఉన్నట్లు కొత్త పరిశోధన తెలిపింది. గాలిలోని సూక్ష్మ ధూళి కణాలు, విష వాయువులకు అధికంగా గురికావడం వల్ల బలవన్మరణ ఆలోచనలు, మానసిక ఒత్తిడి సంబంధిత సమస్యలు పెరిగే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. వాయు కాలుష్యాన్ని కేవలం శ్వాసకోశ వ్యాధుల సమస్యగా కాకుండా సమగ్ర ప్రజారోగ్య



2

## అమెరికా బిల్లుతో భారత్‌కు సవాళ్లు



- రష్యా చమురు దిగుమతులపై దృష్టి
- 100 శాతం సుంకాల ప్రతిపాదన
- ప్రతినిధుల సభలో కీలక ముందడుగు

వాషింగ్టన్, సెప్టెంబర్ 16 (మనప్రజాప్రతినిధి) రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తున్న దేశాలపై కఠిన చర్యలకు అమెరికా సిద్ధమవుతోంది. రష్యా నుంచి భారీ స్థాయిలో చమురు, సహజవాయువు కొనుగోలు చేస్తున్న దేశాలపై దిగుమతి సుంకాలు విధించే అవకాశాన్ని కల్పించే కీలక

2

## అలెగ్జాండ్రియాలో ఐఎన్ఎస్ త్రిశూల్ పర్యటన



- ఈజిప్టు నౌకాదళంతో పరస్పర కార్యక్రమాలు
- వృత్తిపరమైన చర్చలకు ప్రాధాన్యం
- సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాల నిర్వహణ
- సముద్ర సహకారం బలోపేతానికి చర్యలు

2

## పొంగులేటిపై హక్కుల ఉల్లంఘన నోటీసు

- స్పీకర్‌కు పిటిషన్లు సమర్పణ
- శాసనసభ వ్యాఖ్యలపై వివాదం
- ఆరోపణలు అసత్యమని బీఆర్ఎస్ నేతల వాదన



హైదరాబాద్, సెప్టెంబర్ 16 (మనప్రజాప్రతినిధి) ఈ నెల 12న శాసనసభలో తమపై కాంగ్రెస్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసత్య ఆరోపణలని పేర్కొంటూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మరియు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. ఈ మేరకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి విడివిడిగా పిటిషన్లు సమర్పించినట్లు సమాచారం. సభలో చేసిన వ్యాఖ్యలు తమ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్నాయని వారు తమ ఫిర్యాదులో

2

## సీఎంఆర్ఎఫ్‌తో బాధితులకు ఆర్థిక భరోసా హోంమంత్రి

- ఆపదలో ఉన్న కుటుంబాలకు అండ
- ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- బాధితులకు ఊరట కల్పిస్తున్న ప్రభుత్వం
- హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత



2

## నెల్లూరులో ఆధునిక పాఠశాల ప్రారంభించిన మంత్రి

- ఆర్ఎస్ఆర్ హైస్కూల్‌కు నూతన రూపు
- విద్యార్థులతో మంత్రి లోకేష్ ముచ్చట్లు
- మధ్యాహ్న భోజనంపై ఆరా
- విద్యా సదుపాయాల పరిశీలన



నెల్లూరు, సెప్టెంబర్ 16 (మనప్రజాప్రతినిధి) నెల్లూరు పట్టణంలోని స్టోన్ హౌస్ పేటలో ఆధునీకరించిన ఆర్ఎస్ఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌ను విద్య, సమాచార సాంకేతిక శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలిస్తూ తరగతి గదులు, మౌలిక సదుపాయాలను సందర్శించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలోని వివిధ విభాగాలను పరిశీలించిన మంత్రి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. చదువుతో పాటు పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థుల అవసరాలు, సమస్యలను తెలుసుకుంటూ విద్యా ప్రమాణాల పెంపుపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై కూడా మంత్రి ప్రత్యేకంగా ఆరా తీశారు. భోజనం నాణ్యత ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అందుతున్న ఆహారం పరిశు



2

## లడఖ్‌లో ఎన్‌సీసీ బాలికల ఘనత

- అపరాజిత-పరంగ్‌లా యాత్ర విజయవంతం
- 30 రోజుల్లో 250 కిలోమీటర్ల ప్రయాణం
- హిమాచల్ నుంచి లడఖ్ వరకు ట్రెక్కింగ్
- కఠిన భౌగోళిక పరిస్థితుల్లో సాహసం



లడఖ్, సెప్టెంబర్ 16 (మనప్రజాప్రతినిధి) ఎన్‌సీసీకి చెందిన 20 మంది బాలికల కేడెట్లు 'అపరాజిత-పరంగ్‌లా 2026' పేరుతో నిర్వహించిన అత్యంత ఎత్తైన ప్రాంతాల సుదీర్ఘ ట్రెక్కింగ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేశారు. హిమాలయ పర్వత శ్రేణుల్లోని అత్యంత క్లిష్టమైన మార్గాలను అధిగమిస్తూ ఈ యువ కేడెట్లు చూపిన ధైర్యసాహసాలు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, ఎత్తైన పర్వత ప్రాంతాలు, మంచుతో కప్పబడిన మార్గాలను ఎదుర్కొంటూ వారు లక్ష్యాన్ని చేరుకోవడం విశేషంగా నిలిచింది. ఈ యాత్రలో కేడెట్లు సుమారు 250 కిలోమీటర్ల దూరాన్ని 30 రోజుల వ్యవధిలో పూర్తి చేశారు. అత్యంత ఎత్తైన పర్వత మార్గాలు, హిమానీనదాలు, మంచు మైదానాలు, నదీ లోయలు వంటి సవాళ్లతో కూడిన ప్రాంతాల గుండా ప్రయాణించారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని కూడా పరీక్షించే ఈ యాత్రలో కేడెట్లు

2

## తెలంగాణలో సెమీకండక్టర్ పెట్టుబడుల ఆసక్తి

హైదరాబాద్,సెప్టెంబర్16(మనప్రజాప్రతినిధి) తెలంగాణలో సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటు చేసే అవకాశాలపై సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖకు చెందిన ఇంధనవాణిజ్య విభాగం ఆసక్తి వ్యక్తం చేసింది. సింగపూర్ మినిస్ట్రీ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ పర్మనెంట్ సెక్రటరీ ఆగస్టీన్ లీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమై పారిశ్రామిక పెట్టుబడులు, ఆర్థిక భాగస్వామ్య అవకాశాలపై చర్చలు జరిపింది. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం, పారిశ్రామిక విధానాలు, మౌలిక సదుపాయాలపై ముఖ్యమంత్రి సమగ్రంగా వివరించారు.సమావేశంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక పరమైన సహకారం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని, అవసరమైన అనుమతులు, మౌలిక వసతులు, విధాన పరమైన ప్రోత్సాహకాలను వేగంగా అందిస్తామని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశ్రమలను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని వివరించారు.ఈ సందర్భంగా డిసెంబర్‌లో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనాలని ఆగస్టీన్ లీని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. అంతర్జాతీయ పెట్టుబడిదారులు, పరిశ్రమల ప్రతినిధులు, ఆర్థిక సంస్థలకు తెలంగాణను ప్రముఖ పెట్టుబడి గమ్యస్థానంగా పరిచయం చేయడమే ఈ సదస్సు లక్ష్యమని పేర్కొన్నారు. సింగపూర్ సంస్థలు ఈ వేదికను వినియోగించుకుని రాష్ట్రంలోని అవకాశాలను పరిశీలించాలని కోరారు.మూసీ పునరుజ్జీవన ప్రణాళికలు, భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కార్యక్రమాలను కూడా ముఖ్యమంత్రి ప్రతినిధి బృందానికి వివరించారు. తొలి దశలో మూసీ, ఈసా నదుల సంగమ ప్రాంతం నుంచి గాంధీ సరోవర్ వరకు పునరుజ్జీవన పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధితో పాటు రాత్రి ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించే ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. హైదరాబాద్‌ను పర్యాటక కేంద్రంగా మాత్రమే కాకుండా ప్రపంచ స్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.భారత్ ఫ్యూచర్ సిటీని పర్యావరణహిత నెట్-జీరో నగరంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఇప్పటికే హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, ఎంఐటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వంటి

మన ప్రజాప్రతినిధి

గురువారం17 సెప్టెంబర్ 2026

# మానసిక ఆరోగ్యానికి ముప్పుగా వాయు కాలుష్యం

మెదటి పేజీ తరువాయి









సవాలుగా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.యూకేలోని క్వీన్స్ యూనివర్సిటీ బెల్ఫాస్ట్‌కు చెందిన పరిశోధనా బృందం నిర్వహించిన అధ్యయనంలో గాలిలో ఉండే సూక్ష్మ ధూళి కణాలు మరియు నైట్రోజన్ డయాక్సైడ్ వంటి కాలుష్య కారకాలు మానసిక ఆరోగ్యంపై చూపే ప్రభావాన్ని విశ్లేషించారు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన 29 వేర్వేరు అధ్యయనాల ఫలితాలను సమీక్షించి ఈ నిర్ధారణలకు వచ్చారు. దీర్ఘకాలంగా కాలుష్య వాతావరణంలో జీవించే ప్రజల్లో మానసిక సమస్యలు ఎక్కువగా కనిపించే అవకాశ ముందని పరిశోధకులు గుర్తించారు. ప్రత్యేకంగా పీఎం 2.5, పీఎం 10 వంటి సూక్ష్మ ధూళి కణాలు మానవ శరీరంలోకి ప్రవేశించి రక్తప్రసరణ వ్యవస్థతో పాటు మెదడు పనితీరుపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని అధ్యయనం పేర్కొంది. ఇవి శరీరంలో వాపు సంబంధిత ప్రతిచర్యలను పెంచడం ద్వారా మానసిక ఆరోగ్య సమస్యలకు దారితీసే పరిస్థితులను సృష్టించవచ్చని పరిశోధకులు అభిప్రాయపడ్డారు. కాలుష్యం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆందోళన, నిరాశ, ఒత్తిడి వంటి సమస్యలు ఎక్కువగా నమోదవుతున్నాయని కూడా వెల్లడించారు.ప్రపంచవ్యాప్తంగా పట్టణీకరణ, వాహనాల పెరుగుదల, పరిశ్రమల విస్తరణ కారణంగా వాయు కాలుష్యం వేగంగా పెరుగుతోంది. ముఖ్యంగా పెద్ద నగరాల్లో గాలి నాణ్యత రోజురోజుకి క్షీణిస్తుండటంతో ప్రజల ఆరోగ్యంపై దీర్ఘకాల ప్రభావాలు కనిపిస్తున్నాయి. ఇప్పటి వరకు గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వంటి సమస్యలతో వాయు కాలుష్యానికి సంబంధం ఉన్నట్లు తెలిసినా, మానసిక ఆరోగ్యంపై ప్రభావం కూడా తీవ్రంగా ఉండొచ్చని తాజా అధ్యయనం సూచిస్తోంది.పరిశోధన ఫలితాలు తాజాగా వైద్య రంగంలో ప్రాముఖ్యత కలిగిన 'జర్నల్ ఆఫ్ ఎపిడెమియాలజీ అండ్ కమ్యూనిటీ హెల్త్' పత్రికలో ప్రచురితమయ్యాయి. అయితే కాలుష్యం ఒక్కటే బలవన్మరణాలకు ప్రత్యక్ష కారణమని ఈ అధ్యయనం చెప్పడం లేదని పరిశోధకులు స్పష్టం చేశారు. సామాజిక, ఆర్థిక, వ్యక్తిగత పరిస్థితులతో పాటు పర్యావరణ అంశాలు కూడా మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపే కారకాలలో ఒకటిగా పరిగణించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.భవిష్యత్తులో బలవన్మరణ నివారణ చర్యలను రూపొందించే సమయంలో పర్యావరణ మార్పులను కూడా ముఖ్య అంశంగా పరిగణించాలని పరిశోధకులు సూచించారు. స్వచ్ఛమైన గాలి, పచ్చదనం పెంపు, కాలుష్య నియంత్రణ చర్యలు కేవలం శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసిక ఆరోగ్య రక్షణకు కూడా తోడ్పడవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రజారోగ్య విధానాల్లో వాయు కాలుష్య నియంత్రణకు మరింత ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని అధ్యయనం వెల్లడించింది.

# పొంగులేటిపై హక్కుల ఉల్లంఘన నోటీసు

మెదటి పేజీ తరువాయి



పేర్కొన్నట్లు తెలిసింది.శాసనసభలో జరిగిన చర్చ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధమని, వాటిని సభా రికార్డుల నుంచి తొలగించాలని కూడా కోరినట్లు సమాచారం. సభా హక్కులను ఉల్లంఘించే విధంగా తప్పుడు సమాచారాన్ని సభలో ప్రస్తావించారని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరినట్లు బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి.ఇక ఈ అంశంపై స్పీకర్ కార్యాలయం పరిశీలన చేపట్టే అవకాశం ఉంది. పిటిషన్లలో పొందుపరిచిన అంశాలు, సభా రికార్డులు, సంబంధిత వివరాలను పరిశీలించిన అనంతరం తదుపరి నిర్ణయం తీసుకునే అవకాశముంది. శాసనసభలో జరిగిన ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మరోసారి మాటల యుద్ధానికి దారితీసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# నెల్లూరులో ఆధునిక పాఠశాల ప్రారంభించిన మంత్రి

మెదటి పేజీ తరువాయి




భ్రంగా, పోషక విలువలతో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేసినట్లు సమాచారం. ఆధునీకరణ పనులతో పాఠశాల రూపురేఖలు మారాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, సాంకేతిక సదుపాయాలు, మెరుగైన తరగతి గదులు ఏర్పాటు చేయడం వల్ల విద్యా వాతావరణం మరింత మెరుగుపడిందని పేర్కొంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి పి. నారాయణ, నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి. షరణి పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. పాఠశాల అభివృద్ధి ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ప్రజాప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మరిన్ని పాఠశాలల్లో కూడా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు

# లడఖ్‌లో ఎన్‌సీసీ బాలికల ఘనత

క్రమశిక్షణ, పట్టుదల, సమన్వయాన్ని ప్రదర్శించారు.హిమాచల్ ప్రదేశ్‌లోని కిబ్బర్ ప్రాంతం నుంచి ప్రారంభమైన ఈ ట్రెక్కింగ్ యాత్ర లడఖ్‌లోని కర్జోక్ వద్ద విజయవంతంగా ముగిసింది. మార్గమధ్యంలో అనేక ఎత్తైన కనుమలు, క్లిష్టమైన కొండ దారులు, మంచుతో నిండిన ప్రాంతాలను దాటాల్సి వచ్చింది. ప్రకృతి సవాళ్లను ఎదుర్కొంటూ కేడెట్లు తమ లక్ష్యాన్ని చేరుకోవడం ఎన్‌సీసీ శిక్షణ స్థాయిని ప్రతిబింబిస్తోందని అధికారులు పేర్కొన్నారు. ఈ యాత్రలో కేడెట్లతో పాటు అధికారులు, శిక్షకులు, వైద్య సిబ్బంది, సహాయక బృందాలు కూడా పాల్గొన్నారు. ప్రయాణం మొత్తం కేడెట్ల భద్రత, ఆరోగ్యం, మార్గనిర్దేశం వంటి అంశాలను పర్యవేక్షిస్తూ బృందం సహకారం

# అమెరికా బిల్లుతో భారత్‌కు సవాళు

మెదటి పేజీ తరువాయి



బిల్లు అమెరికా ప్రతినిధుల సభలో ముందడుగు వేసింది. "లిండ్సే గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026" పేరుతో రూపొందించిన ఈ బిల్లుకు సంబంధించిన తీర్మానం స్వల్ప మెజారిటీతో ఆమోదం పొందడంతో తుది ఓటింగ్‌కు మార్గం సుగమమైంది.ప్రతినిధుల సభలో జరిగిన ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 214 ఓట్లు, వ్యతిరేకంగా 211 ఓట్లు నమోదయ్యాయి. ఇద్దరు డెమొక్రాట్ సభ్యులు రిపబ్లికన్లకు మద్దతుగా ఓటు వేయడం బిల్లుకు కీలకంగా మారింది. దీంతో బుధవారం జరగనున్న తుది ఓటింగ్‌పై అంతర్జాతీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే అమెరికా సెనేట్ ఈ బిల్లును 86-11 ఓట్ల భారీ ఆధిక్యంతో ఆమోదించింది. ప్రతినిధుల సభలో కూడా బిల్లు ఆమోదం పొందితే అది చట్టంగా మారనుంది. ఈ చట్టం ప్రకారం రష్యా నుంచి అత్యధికంగా చమురు లేదా సహజవాయువు కొనుగోలు చేస్తున్న ఐదు దేశాల నుంచి అమెరికాకు వచ్చే వస్తువులపై 100 శాతం వరకు దిగుమతి సుంకాలు విధించే అధికారం అమెరికా అధ్యక్షుడికి లభిస్తుంది. దీంతో అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలపై కొత్త ఒత్తిడులు ఏర్పడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.బిల్లులో భారత్ పేరును ప్రత్యక్షంగా ప్రస్తావించనప్పటికీ, ప్రస్తుతం రష్యా చమురు కొనుగోలుదారుల్లో భారత్ ప్రముఖ స్థానంలో ఉంది. చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత కూడా భారత్ టాప్-5 దేశాల జాబితాలో కొనసాగితే ఈ నిబంధనల ప్రభావం పడే అవకాశం ఉందని అంతర్జాతీయ వాణిజ్య నిపుణులు చెబుతున్నారు. భారత్‌తో పాటు చైనా, అజర్‌బైజాన్, హంగేరి, స్లోవేకియా వంటి దేశాలు కూడా ఈ పరిధిలోకి వచ్చే అవకాశముంది. అయితే ఈ బిల్లులో మరో ముఖ్య అంశం కూడా ఉంది. ప్రత్యేక పరిస్థితుల్లో కొన్ని దేశాలకు మినహాయింపులు ఇచ్చే అధికారాన్ని అమెరికా అధ్యక్షుడికి కల్పించారు. దీంతో వ్యూహాత్మక భాగస్వామ్య దేశాల విషయంలో అమెరికా ప్రభుత్వం పరిస్థితులను బట్టి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది. అందువల్ల బిల్లు చట్టంగా మారిన వెంటనే అన్ని దేశాలపై ఒకే విధంగా చర్యలు అమలవుతాయనే పరిస్థితి ఉండకపోవచ్చని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.ఉక్రెయిన్ యుద్ధానికి నిధులు సమకూర్చుకుంటున్న రష్యా ఇంధన ఆదాయాన్ని తగ్గించడమే ఈ బిల్లుకు ప్రధాన ఉద్దేశమని దీని మద్దతుదారులు పేర్కొంటున్నారు. అలాగే రష్యా నాయకత్వం, ఇంధన రంగం, చమురు రవాణాలో ఉపయోగిస్తున్న నౌకలపై అదనపు ఆంక్షలు విధించే ప్రతిపాదనలు కూడా ఇందులో ఉన్నాయి. ఇరాన్‌పై ఇప్పటికే అమల్లో ఉన్న ఆంక్షలను మరింత కాలం కొనసాగించే నిబంధనలు కూడా చేర్చారు. గురువారం నుంచి ప్రతినిధుల సభ సమావేశాలు విరామంలోకి వెళ్లనున్న నేపథ్యంలో ఈ బిల్లు తుది ఫలితం అంతర్జాతీయంగా కీలకంగా మారింది.

# అలెగ్జాండ్రియాలో ఐఎన్ఎస్ త్రిశూల్ పర్యటన

మెదటి పేజీ తరువాయి



అలెగ్జాండ్రియా, సెప్టెంబర్ 16 (మనప్రజాప్రతినిధి): భారత నౌకాదళానికి చెందిన మార్గనిర్దేశిత క్షిపణి సామర్థ్యం కలిగిన స్టెల్త్ యుద్ధనౌక ఐఎన్ఎస్ త్రిశూల్ ఈజిప్టులోని అలెగ్జాండ్రియా నౌకాశ్రయానికి చేరుకుంది. సెప్టెంబర్ 14న ప్రారంభమైన ఈ పర్యటన భారత్‌ఈజిప్టు మధ్య సముద్ర సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలకంగా భావిస్తున్నారు. ఇరు దేశాల నౌకాదళాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు, పరస్పర అవగాహనను పెంపొందించేందుకు ఈ పర్యటన వేదికగా నిలవనుంది. పర్యటన సందర్భంగా భారత నౌకాదళ సిబ్బంది మరియు ఈజిప్టు నౌకాదళ సిబ్బంది మధ్య పలు వృత్తిపరమైన సమావేశాలు నిర్వహించనున్నారు. సముద్ర భద్రత, నౌకాదళ కార్యకలాపాలు, సముద్ర మార్గాల రక్షణ, పరస్పర సహకారం వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. ఈ చర్చల ద్వారా ఇరు దేశాల నౌకాదళాల అనుభవాలు, నైపుణ్యాలు పరస్పరం పంచుకునే అవకాశం లభించనుంది.భారత్, ఈజిప్టు మధ్య రక్షణ రంగ సహకారం గత కొన్నేళ్లుగా క్రమంగా విస్తరిస్తోంది. నౌకాదళాల మధ్య జరుగుతున్న పరస్పర సందర్శనలు, సంయుక్త కార్యక్రమాలు ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త ఊపును అందిస్తున్నాయి. అలెగ్జాండ్రియా పర్యటన కూడా అదే దిశలో మరో ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు. సముద్ర రంగంలో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశంగా ఉంది. వృత్తిపరమైన సమావేశాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. భారతీయ మరియు ఈజిప్టు సంప్రదాయాలను పరిచయం చేసే కార్యక్రమాల ద్వారా ఇరు దేశాల సిబ్బంది ఒకరి సంస్కృతిని మరొకరు తెలుసుకునే అవకాశం పొందనున్నారు. ఈ కార్యక్రమాలు సైనిక సంబంధాలను మాత్రమే కాకుండా ప్రజల మధ్య స్నేహాన్ని కూడా బలోపేతం చేయడంలో దోహదపడతాయని అధికారులు భావిస్తున్నారు.క్రీడా పోటీలు కూడా ఈ పర్యటనలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. భారత నౌకాదళ సిబ్బంది మరియు ఈజిప్టు నౌకాదళ సిబ్బంది వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొని స్నేహపూర్వక పోటీల్లో తలపడనున్నారు. ఇలాంటి కార్యక్రమాలు జట్టు స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు పరస్పర అనుబంధాన్ని మరింత బలపరుస్తాయని నౌకాదళ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రపంచ సముద్ర మార్గాల భద్రత, ప్రాంతీయ స్థిరత్వం, అంతర్జాతీయ సహకారం వంటి అంశాలు ప్రాధాన్యం సంతరించుకుంటున్న నేపథ్యంలో ఐఎన్ఎస్ త్రిశూల్ అలెగ్జాండ్రియా పర్యటనకు ప్రత్యేక ప్రాముఖ్యత ఏర్పడింది. ఈ పర్యటన ద్వారా భారత్‌ఈజిప్టు నౌకాదళాల మధ్య సహకారం మరింత విస్తరించడంతో పాటు భవిష్యత్‌లో మరిన్ని ఉమ్మడి కార్యక్రమాలకు మార్గం సుగమం కానుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో బాధితులకు ఆర్థిక భరోసా హోంమంత్రి

మెదటి పేజీ తరువాయి



అమరావతి, సెప్టెంబర్ 16 (మనప్రజాప్రతినిధి) ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. కష్టకాలంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సహాయం బాధితులకు కొంతైనా ఊరటను అందిస్తుందని అన్నారు. ప్రజలు ఎదుర్కొనే అనుకోని విపత్తులు, ప్రమాదాలు, ఆరోగ్య సమస్యల సమయంలో ప్రభుత్వం తోడుగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి కష్టాలను కొంత మేర తగ్గించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఋఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అర్హులైన బాధితులకు పారదర్శకంగా సహాయం అందిస్తున్నట్లు మంత్రి వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం అందేలా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. బాధిత కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో మరింత కుంగిపోకుండా ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని మంత్రి అన్నారు. ప్రతి కుటుంబం కష్టసమయంలో ధైర్యంగా నిలబడేలా చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. సహాయ నిధి ద్వారా అందిస్తున్న మద్దతు వారికి కొత్త ఆశను కల్పిస్తుందని చెప్పారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ అవసరమైన చోట తక్షణ సహాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. సంక్షేమ కార్యక్రమాలు కేవలం పథకాలకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. బాధితులకు వేగంగా సహాయం అందేలా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల కన్నీళ్లు తుడిచి ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం ద్వారా సమాజంలో నమ్మకం పెంపొందించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజా సంక్షేమం, సామాజిక భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.

# వినాయక మండపాల వద్ద వంగ రాజేశ్వర్ రెడ్డి కి ఘన స్వాగతం

మనప్రజాప్రతినిధి//సెప్టెంబర్ 16 చిన్నకోడూరు:సిద్దిపేట పట్టణంలోని కేసీఆర్ నగర్, నర్సాపూర్, హనుమాన్ నగర్, శంకర్ అంబేద్కర్ నగర్, ఆదర్శ నగర్, మరుతి నగర్, 4వ వార్డు, ఇందూర్ కాలేజీ, హౌసింగ్ బోర్డు కాలనీ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను వంగ రాజేశ్వర్ రెడ్డి గారు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజలు, యువత, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు వంగ రాజేశ్వర్ రెడ్డి గారికి ఆత్మీయ స్వాగతం పలికి, పుష్పగుచ్ఛాలతో అభినందించారు. అనంతరం ప్రజలతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి సమస్యలు, స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, సంతోషం, ఆరోగ్యం, అభివృద్ధి నిండాలని వంగ రాజేశ్వర్ రెడ్డి గారు ఆకాంక్షించారు. ప్రజలతో



మమేకమవుతూ, ప్రతి ప్రాంతంలో ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగిన వంగ రాజేశ్వర్ రెడ్డి గారి పర్యటనకు స్థానికులు, యువత నుంచి మంచి స్పందన లభించింది.

# ప్రత్యేక పూజలు...

సదాశివపేట:సెప్టెంబర్16(మనప్రజాప్రతినిధి ):సదాశివపేట పట్టణంలోని గురునగర్ కాలనీలో ఏర్పాటు చేసిన పీఎంఆర్ బాల గణేష్ మండపంలో నిర్వహించిన వినాయక ప్రత్యేక పూజా కార్యక్రమానికి 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మలరమేష్ దంపతులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆమె పాల్గొని గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజించారు. తదుపరి లడ్డు వేలంపాటలో అపర్ణ రమేష్ దంపతులు వినాయకున్ని మొదటి లడ్డును దక్కించుకున్నారు. వారి దంపతులకు పులిమామిడి మమత శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా



పులిమామిడి మమత మాట్లాడుతూ.. వినాయక చవితి సందర్భంగా భక్తులు గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజించి, విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఏ శు భకార్యాన్ని ప్రారంభించినా విఘ్నేశ్వరుడి అనుగ్రహం ఉంటే ఎలాంటి విఘ్నాలు లేకుండా ఆ కార్యం విజయవంతంగా ముందుకు సాగుతుందని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. పూజా కార్యక్రమం సందర్భంగా మండపం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గణేశుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంట శివన్న, శంకరమ్మ, గోపిప్రియాంక, కనిగిరి అనురాధ శంకర్, సంధ్య బస్వరాజ్, రాధమ్మ యాదయ్య, భారతి ఓంకార్, చెన్వీర్, లక్ష్మి, అఖిల్, ప్రవీణ్, సాయి, మనోజ్, సోమ శంకర్ మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట, సెప్టెంబర్ 16:చేగుంట మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన సర్వసభ్య సాధారణ సమావేశానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వివిధ శాఖల పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. మూడు నెలలకోసారి జరిగే ఇంతటి కీలక సమావేశానికి పలు శాఖల అధికారులు గైర్హాజరు కావడంపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విధుల్లో బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన కఠిన




చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యా వ్యవస్థపై సమీక్షిస్తూ ఇన్‌చార్జ్ ఎంఈవో నీరజను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధనపై నమ్మకం లేకే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపడం లేదని, విద్యార్థుల నమోదు పెరిగేలా విద్యా ప్రమాణాలను ఎందుకు మెరుగుపరచడం లేదని ప్రశ్నించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, పౌష్టికాహార పంపిణీపై జిల్లా సంక్షేమ శాఖ అధికారి (డీడబ్ల్యూవో) హేమ భార్గవితో కలిసి ఆరా తీశారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి హేమ భార్గవి, ఎస్సై చైతన్యకుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట సెప్టెంబర్ 16,:చేగుంట మండలంలోని మక్కరాజ్ పేట గ్రామానికి చెందిన కర్రె రమేష్ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని,బుధవారం వారి సగృహం వెళ్లి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు,బి.కొండాపూర్ సర్పంచ్ రంగయ్యగారి రాజిరెడ్డి, చేగుంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి, మక్కరాజ్ పేట సర్పంచ్ రేఖ సురేష్ రెడ్డి, చేగుంట మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్,కుమ్మరి శ్రీను,మోహన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దోమలో రైతులకు శిక్షణ



దోమ, ప్రజాప్రతినిధి, (సెప్టెంబర్ 16):దోమ మండల కేంద్రంలోని రైతు వేదికలో గ్రామ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అగ్రికల్చర్ టెక్నాలజీ ఏజెన్సీ ద్వారా వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం పై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో భాగంగా రానున్న రోజుల్లో ఎలినో ప్రభావం వలన చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఉన్నాయని, కరువు సందర్భంగా ఎక్కువ నీటి ఆధారిత పంటలను సాగు చేయకుండా తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని, డ్రిప్పు, స్ప్రింక్లర్ లు ఉపయోగించి నీరు వృధా




కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు ఆర్గానిక్ సిస్టంతో కూరగాయలు,పళ్ళతోటలను సాగు చేసుకోని సేవిస్తే ఆరోగ్యంగా ఉంటారని, క్రిమి సంహారక మందులపై ఆధారపడకుండా, జీవామృతాన్ని సాగులో వాడే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావ్,ఆత్మా అధికారులు,కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల రాజేష్ రెడ్డి,గుజ్జ రాజశేఖర్ రెడ్డి, ఈడిగి నర్సిములు, జాకటి వెంకటయ్య,రైతులు,ప్రజా ప్రతినిధులు, ఏఈఓ లు,తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు

ప్రజాప్రతినిధి//సెప్టెంబర్ 16 చిన్నకోడూరు: సిద్దిపేట జిల్లా చేగుంట మండలంలోని మక్కరాజ్ పేట గ్రామానికి చెందిన కర్రె రమేష్ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి వారిని ఓదార్చి , వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.



# సద్దుమణిగిన ఫ్లెక్సీ వ్యవహారం...

మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట, సెప్టెంబర్ 15 : చేగుంట పట్టణ కేంద్రం లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన సర్పంచ్ ఫోరంల ఫ్లెక్సీ వ్యవహారం పై మంగళవారం రాత్రి వ్యవహారం సద్దుమణిగినది అని చేగుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు సంద్రుగు స్రవంతి సతీష్ అన్నారు. ఈ ఫోరం కి మండలంలో ఉన్న వివిధ గ్రామాల 15 మంది సర్పంచ్ లు మద్దతు తెలిపారని, .ఉపాధ్యక్షురాలిగా బోనాల గ్రామ సర్పంచ్ గుర్జాకుంట సుకన్య నాగులుకు ఎన్నుకోవడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో



వారు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ వ్యవహారంలో ఇటీవల కొందరు కావాలని సృష్టిస్తున్న అనవసర అపోహలు, తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని, మండల పరిధిలోని 15 మంది సర్పంచులమంతా ఒకే తాటిపై ఐక్యంగా ఉన్నామని, రాబోయే ఐదేళ్ల కాలం పాటు సంద్రుగు స్రవంతి సతీష్, గుర్జాకుంట సుకన్య నాగులు నేతృత్వంలో కలిసికట్టుగా పనిచేస్తూ మండల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని సర్పంచులు తేల్చిచెప్పారు.

# నవరాత్రి ఉత్సవాలు...

మనప్రజాప్రతినిధి//సెప్టెంబర్ 16 చిన్నకోడూరు: శివాజీ యువత ఎన్ జె ఓ ఎస్ కాలనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 9 రోజుల శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా సిద్దిపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అత్తు ఇమామ్ ఉద్దీన్ గారిని శివాజీ యువత సభ్యులు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను అందజేసి, నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## ఉత్సవ కమిటీ తరపున రాబోవు గణేష్ నిమజ్జన కార్యక్రమం సమావేశం నిర్వహించడం జరిగింది

సదాశివపేట //(మన ప్రజాప్రతినిధి ):బుధవారం రోజు సదాశివపేటలో 46 వ శ్రీ గణేష్ నిమజ్జన ఉత్సవ కమిటీ తరపున రాబోవు గణేష్ నిమజ్జన కార్యక్రమం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈనెల 25 వ తేదీన నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట పట్టణం కి సంబంధించిన మున్సిపల్ కమిషనర్ పట్టణ సీఐ పట్టణ ఎమ్మార్వో పట్టణ ఎలక్ట్రికల్ ాజు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిల్ సభ్యులు వివిధ పార్టీల నాయకులు వివిధ సంఘాల నాయకులు వివిధ మండపాల నిర్వాహకులు హాజరైనారు. ఈ సందర్భంగా అధికారులు వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ క్రమశిక్షణతో



నిమజ్జన కార్యక్రమం పాల్గొనాలని నిర్వాహకులకు సూచించారు. అలాగే సదాశివపేటలోని గణనాథులకు సీరియల్ నంబర్లు కేటాయించడం జరిగింది. దాదాపుగా 85 వినాయకు లకు నిమజ్జన కార్యక్రమంలో క్రమ సంఖ్య కేటాయించడం జరిగింది.

# సిద్ధి బుద్ధి సమేత గణేష్ కళ్యాణ మహోత్సవ ఆహ్వానం

సదాశివాపేట //(మన ప్రజాప్రతినిధి):వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా రేపు అనగా గురువారము అక్టోబర్ 17 సాయంకాలము ఆరు గంటల 30 నిమిషాలకు శ్రీ బోలే నాథ్ గణేష్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి బుద్ధి సమేత విగ్నేశ్వర కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. గణపతి ఉత్సవాలలో చాలా విశేషమైనటువంటి కార్యక్రమం ఈ కళ్యాణ మహోత్సవం మన కుటుంబంలో సిద్ధి బుద్ధి అందరికీ కలగాలని మంచి సంకల్పంతో ఈ కళ్యాణ మహోత్సవం నిర్వహించేందుకు సంకల్పించడం జరిగింది కనుక ఈ కార్యక్రమానికి సమస్త భక్తులందరూ కూడా విచ్చేసి ఈ కళ్యాణోత్సవాన్ని వీక్షించి గణపయ్య కృపకు పాత్రులు కాగలరు



## కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న దక్షిణ మధ్య రైల్వే పోలీస్ అధికారులు

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజక వర్గం కొమరవెల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయానికి దర్శనానికి వచ్చిన రైల్వే పోలీస్ అధికారులు దక్షిణ మధ్య రైల్వే ఐజి అమోరా సింగ్ థాకుర్, మరియు ఎస్పీ దెబశ్మిత ఛట్టోపాద్యాయ బెనర్జీ, శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహణ అధికారి సుధాకర్ రెడ్డి,ఆధ్వర్యంలో ఆలయ వర్గాలు వారికి స్వామివారి ప్రసాదం మరియు శేష వస్త్రాలు అందించారు.



# ముదిరాజులను బీసీ-ఏ లో చేర్చాలి



మనప్రజాప్రతినిధి//సెప్టెంబర్ 16 చిన్నకోడూరు:ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ-ఏ కేటగిరీలో చేర్చేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ముదిరాజుల బీసీ-ఏ సాధన కోసం బీసీ-ఏ జేఏసీ ఆధ్వర్యంలో మంత్రులకు అందజేసిన వినతిపత్రాలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణనలోకి తీసుకుని, తమ డిమాండ్‌పై స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని కోరారు .బుధవారం ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర యూత్ అధ్యక్షులు పడిగె ప్రశాంత్, ముదిరాజ్ ప్రతినిధులు రెడ్డి యాదగిరి, రావుల రాజు, యాట రాజేష్, మైలారం వంశీలతో కలిసి జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముదిరాజ్ సామాజిక వర్గానికి ప్రస్తుత రిజర్వేషన్ వ్యవస్థలో తగిన ప్రయోజనం లభించడం లేదని అన్నారు. రిజర్వేషన్ అవకాశాలు పరిమితంగా ఉండటంతో ఉన్నత విద్యను అభ్యసించిన అనేక మంది యువతకు తగిన స్థాయిలో విద్యా, ఉద్యోగ అవకాశాలు అందడం లేదని పేర్కొన్నారు. సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా ముదిరాజుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు అవసరమని ఆయన అన్నారు.విద్య, ఉద్యోగాల్లో అవకాశాలపై ఆందోళన!ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ముదిరాజ్ యువత సంఖ్య పెరుగుతున్నప్పటికీ, రిజర్వేషన్ పరంగా ఎదురవుతున్న సమస్యల కారణంగా ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్యా అవకాశాల్లో ఆశించిన స్థాయిలో ప్రయోజనం పొందలేకపోతున్నారని శ్రీనివాస్ ముదిరాజ్ పేర్కొన్నారు. తరతరాలుగా శ్రమను నమ్ముకుని జీవిస్తున్న ముదిరాజ్ కుటుంబాల ఆర్థిక పరిస్థితుల్లో గణనీయమైన మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు.అభివృద్ధి, సాంకేతికత, విద్య రంగాల్లో సమాజం ముందుకు వెళ్తున్న సమయంలో ముదిరాజ్ సమాజంలోని పేద కుటుంబాలు ఇప్పటికీ అనేక ఆర్థిక, సామాజిక సమస్యలను ఎదుర్కొంటున్నాయని ఆయన అన్నారు. సంప్రదాయ వృత్తులు, కూలి పనులు, ఇతర శ్రమాధారిత ఉపాధులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు విద్య, ఉద్యోగాలు, ఆర్థిక అభివృద్ధి పరంగా మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ప్రభుత్వానికి గడువు.. ఉద్యమ కార్యాచరణపై హెచ్చరికముదిరాజులను బీసీ-ఏలో చేర్చే అంశంపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. పండుగ సాయన్న వర్ధంతి నాటికి తమ డిమాండ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే తదుపరి దశలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.ప్రభుత్వం స్పందించకపోతే అసెంబ్లీ ముట్టడితో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం ముట్టడి కార్యక్రమాలను చేపడతామని ఆయన ప్రకటించారు. ముదిరాజుల హక్కుల సాధన కోసం శాంతియుత ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని తెలిపారు.ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ముదిరాజులకు బీసీ-ఏ కేటగిరీ కల్పించే అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలని శ్రీనివాస్ ముదిరాజ్ కోరారు. ఎన్నికల సమయంలో లేదా ప్రజా కార్యక్రమాల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం పరిశీలించి, ముదిరాజుల దీర్ఘకాలిక డిమాండ్‌పై కార్యాచరణ ప్రారంభించాలని అన్నారు.ముదిరాజుల సమస్యను కేవలం రిజర్వేషన్ అంశంగా కాకుండా విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధి, సామాజిక సాధికారతకు సంబంధించిన అంశంగా ప్రభుత్వం చూడాలని ఆయన కోరారు. బీసీ-ఏలో చేర్పు కోసం అవసరమైన ప్రక్రియను వేగవంతం చేసి, సంబంధిత అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ముదిరాజులు నేటికీ శ్రమనే నమ్ముకుని తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని, వారి కష్టానికి తగిన సామాజిక, విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, పడిగె ప్రశాంత్ ముదిరాజ్, రెడ్డి యాదగిరి ముదిరాజ్, రావుల రాజు ముదిరాజ్, యాట రాజేష్ ముదిరాజ్, మైలారం వంశీ ముదిరాజ్ తదితరులు ఉన్నారు

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికార లాంచనాలతో నిర్వహించాలని డిమాండ్



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. చేర్యాల మండల బిజెపి అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్,ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తహసీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సంజీవులు గౌడ్ మాట్లాడుతూ గత ఇరవై ఐదు సంవత్సరాల నుండి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం అధికార లాంచనాలతో రాష్ట్ర ప్రభుత్వం జరపాలని సుదీర్ఘ పోరాటం చేస్తుంది.పక్క రాష్ట్రాలైన కర్ణాటక మహారాష్ట్ర తమిళనాడు రాష్ట్రాల్లో అక్కడ అధికారంలో ఏ రాష్ట్ర ప్రభుత్వము ఉన్నా అధికార లాంఛనాల తో విమోచన దినోత్సవం జరపడం జరుగుతుంది.కానీ తెలంగాణ రాష్ట్రంలో ఆరోజు భారత దేశానికి 1947లో స్వతంత్రం వస్తే నైజాం పరిపాలనలో ఉన్న మన తెలంగాణ ప్రాంతానికి 1948లో మనకు స్వతంత్రం రావడం జరిగింది.తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా జరుపుతామని చెప్పినా కేసిఆర్ పది సంవత్సరాలు ఒక్కసారి కూడా జరుపలేదని అన్నారు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఒకసారి కూడా విమోచన దినాన్ని అధికారికంగా జరుపలేదని ఈ సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వస్తే ప్రతి సంవత్సరం విమోచన దినాన్ని ఘనంగా నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ అర్ మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు శశిధర్ రెడ్డి,ముచ్చంతల సిద్ధారెడ్డి, గురుజకుంట సర్పంచ్ కాశెట్టి పాండు,బిజెపి జిల్లా ఎగ్సామ్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మన్నె సత్య వర్ధన్,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మడికొండ శ్రీనివాస్ రావు,పట్టణ ప్రధాన కార్యదర్శి పంగ సిద్దు లింగం,కల్వకుంట్ల మనీష్,షాదుల్లా,నాగపురి ఉప సర్పంచ్ ఆవుల సందీప్,కొట్టే చంద్రమౌళి,మండల ఉపాధ్యక్షులు బయ్యారం యాదగిరి గౌడ్,అప్పల బాబు, వడ్లకొండ వెంకటేష్ గౌడ్,గంధాల సత్యనారాయణ,కూరపాటి నరసింహులు,పున్నమైన అనిల్,చల్ల బాల్రెడ్డి,రవీందర్ రెడ్డి,కుమార్,చెన్నమలై రాజు,గోపాల్ రెడ్డి,గుంటి రాములు,మారబోయిన మహేష్,దేవులపల్లి శ్రీకాంత్,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఇబ్బందులను చూసి అంగన్వాడీ కేంద్రాలకు ఫ్యాన్ లను అందజేసిన అందె లక్ష్మి



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.చేర్యాల మండలంలో మేజర్ గ్రామపంచాయతీ ఆకునూరులోని రెండో వార్డు పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు స్థానిక వార్డు సభ్యురాలు అందె లక్ష్మి పిల్లల ఇబ్బందులను చూసి వెంటనే తన సొంత ఖర్చుతో బుధవారం ఫ్యాన్ లను బహూకరించారు.ఈ సందర్భంగా అందె లక్ష్మి మాట్లాడుతూ.. చిన్నపిల్లల ఇబ్బందులను చూసి వారికి ఎలాగైనా సహాయం చేయాలని సర్పంచ్ తో మాట్లాడి రెండు అంగన్వాడీ కేంద్రాలకు సరిపోయే విధంగా ఫ్యాన్ లను అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్ము రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, అంగన్ వాడి టీచర్లు ఉల్లెంగల ప్రణీత,అనుముల విజయ పాల్గొన్నారు. వార్డు సభ్యురాలు అందె లక్ష్మీ ని సర్పంచ్,గ్రామస్తులు, అంగన్వాడీ టీచర్లు, అభినందించారు

# కొమురవెల్లి మల్లన్న ఆలయ హుండీల లెక్కింపు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,కోమురవెల్లి, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.కొమురవెల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో బుధవారము రోజున కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపును చేపట్టిన దేవస్థాన కార్యనిర్వహణాధికారి.అరవై మూడు రోజుల హుండీ ఆదాయం ఈ క్రింది విధంగా సమకూరినది. మొత్తం నగదు డేబై నాలుగు లక్షల యాబై రెండు వేల ఎనబై ఏడు రూపాయలు,మిశ్రమ బంగారం.ముప్పై రెండు గ్రాములు,మిశ్రమ వెండి. మూడు కిలోలరెండు వందల గ్రాములు,విదేశీ కరెన్సీ ముప్పై ఒక నోట్లు,హుండీ లెక్కింపు లో శివ రామ కృష్ణ భజన మండలి సమితి సేవ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కే. సుధాకర్ రెడ్డి,దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ పీ విజయలక్ష్మి,సిద్దిపేట డివిజన్,సహాయ కార్యనిర్వహణాధికారి బుద్ధి శ్రీనివాస్,పర్యవేక్షకులు ఎన్ చంద్రశేఖర్,మరియు సిబ్బంది,అర్చకులు,పోలీస్ సిబ్బంది,ఎస్ బి ఐ.బ్యాంకు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ముఖాల్లో చిరునవ్వు యూనిఫామ్ పంపిణీ చేసిన సర్పంచ్ కర్నె గంగాధర్



చిన్న శంకరంపేట్(రా) మన ప్రజాప్రతినిధి ముకుంద్ సెప్టెంబర్ 16:చిన్న శంకరంపేట్: చిన్న శంకరంపేట్ మండలం సంగాయిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ కర్నె గంగాధర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు నూతన యూనిఫామ్ లను సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కర్నె గంగాధర్ మాట్లాడుతూ – "ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, పిల్లలకు మెరుగైన వసతులు కల్పించడం మా బాధ్యత. చదువుకునే పిల్లలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటాం" అని అన్నారు.కొత్త యూనిఫామ్స్ అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సర్పంచ్ కర్నె గంగాధర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీరాజు పంచాయతీ సెక్రటరీ నిరంజన్ చారి వార్డు మెంబర్లు తోట కృష్ణ ఐరేని శిరీష రాజా గౌడ్ ఉపాధ్యాయురాలు నాగరాణి అంగన్వాడీ టీచర్ పద్మ గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం



సెప్టెంబర్ 16 మనప్రజాప్రతినిధి //భీమవరం: భీమవరం నియోజక వర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం చిన అమిరం గ్రామంలో అండర్ గ్రౌండ్ సీసీ డ్రైన్ కు బుధవారం ఎమ్మెల్యే అంజిబాబు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. సుమారు రూ 35 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపడుతున్నామని, ఈ గ్రామంలో ఇటీవలే సుమారు రూ 5 కోట్లతో ఎన్నో అభివృద్ధి పనులను ప్రారంభించుకున్నామని, ఆదర్శ గ్రామంగా చిన అమిరం గ్రామం అవార్డు కూడా సాధించడం మన ప్రాంతానికే గర్వకారణమని అన్నారు. ఇదే స్ఫూర్తితో అన్ని గ్రామాలను అభివృద్ధి చేసుకుని రాష్ట్రంలోనే భీమవరం నియోజవర్గాన్ని మొదటి వరుసలోకి తీసుకు వద్దామని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# ఆహ్వాన బై ఎస్ ఫోర్

## హోటల్ ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



సదాశివపేట రిపోర్టర్ సెప్టెంబర్ 16 //( మన ప్రజా ప్రతినిధి):సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామ శివారులో రిలయన్స్ పెట్రోల్ పంపు పక్కన ఆహ్వాన బై ఎస్ ఫోర్ హోటల్ ను టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యతగల రుచికరమైన ఆహారాన్ని ఇచ్చినట్లయితే వ్యాపారంలో అంచలంచలుగా ఎదగడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడిల రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న, సదాశివపేట మండల అధ్యక్షుడు ఓగ్గు శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, నందికంది సర్పంచ్ స్రవంతి విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అంజమ్మ సత్యనారాయణ, నాయకులు చింటూ గౌడ్, నాగరాజు గౌడ్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నాం

# భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు



సదాశివపేట రిపోర్టర్ సెప్టెంబర్ 16 //(మన ప్రజాప్రతినిధి): 19వ వార్డు కౌన్సిలర్ పట్లూరి రోజా నాగరాజు గౌడ్సదాశివపేట: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా సదాశివపేట పట్టణంలోని 19వ వార్డులో శ్రీరామ్ సేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 19వ వార్డు కౌన్సిలర్ పట్లూరి రోజా నాగరాజు గౌడ్ కుటుంబ సమేతంగా పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పురోహితుడు లింగం స్వామి నేతృత్వంలో వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగి, విజయాలు చేకూరాలని ప్రార్థించినట్లు తెలిపారు.వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. యువత, భక్తులు ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని, నిమజ్జన కార్యక్రమాలను కూడా ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు.కార్యక్రమంలో శ్రీరామ్ సేన యూత్ సభ్యులు పట్లూరి ప్రసాద్ గౌడ్, పోల సాయి కుమార్, శ్రీనివాస్, శ్రీకాంత్, రాము, శివశంకర్, విశాల్,సాయిరాం, శ్రీకాంత్ యాదవ్, భవాని ప్రసాద్, లక్ష్మణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యకరమైన పంటలు ఏడీఏ సరిత




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక: సెప్టెంబర్ 16, గుర్రంపోడు:రైతులు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారానే ఆరోగ్యకరమైన పంటలను సాగు చేయగలరని హాలియా వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడీఏ) సరిత పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని తానేదారిపల్లి రైతు వేదికలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సహజ పద్ధతులతో పంటల సాగు చేయడం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గడమే కాకుండా, నేల సారాన్ని దీర్ఘకాలం పాటు కాపాడుకోవచ్చని తెలిపారు. పండించిన పంటల నాణ్యత పెరిగి, ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందని ఆమె సూచించారు. రైతులందరూ సంప్రదాయ, ప్రకృతి సేద్యం వైపు అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు వ్యవసాయ అధికారి (ఏఓ) మాధవ రెడ్డి , ఏఈఓ, తేనేదారుపల్లి సర్పంచ్ కంచర్ల యాదమ్మ , జిన్నాయిచింత సర్పంచ్ వడ్లమల్ల పుష్పలత, పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను రైతులు అందిపుచ్చుకోవాలని వారు కోరారు. ఈ సదస్సులో ఉప సర్పంచ్‌లు పాల్వాయి ఏడుకొండలు , కట్టెబోయిన వెంకటయ్య మరియు పరిసర ప్రాంతాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన




దోమ, ప్రజా ప్రతినిధి, (సెప్టెంబర్ 16):దోమ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై దోమ ఎస్సై వసంత్ జాదవ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మోసగాళ్లు ఫోన్ లలో పంపే సందేశాలు మిమ్మల్ని ఆకర్షించే విధంగా ఉంటాయని, చాలా మంచిగా అనిపిస్తే అది మోసం అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని, పెట్టుబడి మోసగాళ్లు సోషల్ మీడియా వాట్సప్ గ్రూపులలో,ఇంస్టా గ్రామ్లలో నకిలీ ట్రెండింగ్ యా ప్ల ద్వారా పనిచేసే సంస్థలు,నకిలీ లాభాలు చూపించి తర్వాత పెద్ద మొత్తంలో పెట్టుబడి వేయమని వలలో పడేస్తారని, అలాంటి మోసానికి ఎవరు బలి కావద్దని,ఒకవేళ మోసపోతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫిర్యాదు చేయండన్నారు. ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ అనవసరమైన యాప్లను, వాటి లింకులను ఓపెన్ చేయకూడదని, అలా చేయడంవల్ల మన వివరాలు మోసగాళ్ల చేతికి అందుతాయని వాటి వల్ల అనేక ఇబ్బందులు వస్తాయన్నారు.కొత్తగా 1980 ఫోటోలతో సైబర్ మోసం జరుగుతుందని,నకిలీ యా ప్ల విచ్చలవిడిగా పుట్టుకొచ్చి జీవితాలను అల్ల కల్లోలం చేస్తాయని , సోషల్ మీడియాలో మన ఫోటోలను పబ్లిక్ గా ఉంచ కూడదని వాటిని మార్ఫింగ్ చేసి అనేక సమస్యలు సృష్టి స్తారని తెలిపారు .విద్యార్థులు గానీ, తల్లిదండ్రులు గాని, స్నేహితులతో, తెలిసిన వారితో జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని కలిసిన సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ. పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్



ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సెప్టెంబర్ 16 చిన్నకోడూరు :రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గారి తండ్రి పొన్నం సత్తయ్య గారి 16వ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ లో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ. పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ హాజరు అయ్యి మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. పొన్నం సత్తయ్య గారి 16వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ పొన్నం సత్తయ్య గారు అందించిన విలువలు క్రమశిక్షణ సమాజం పట్ల బాధ్యతతో మంత్రి పొన్నం ప్రభాకర్ గారు వ్యవహరిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు రషద్ అసెంబ్లీ యోజన అధ్యక్షులు వాహబ్ పట్టణ యువజన అధ్యక్షులు గయాజుద్దీన్ అస్మత్ విజయ డానియల్ ఆతిఫ్ ఫైజల్ తదితరులు పాల్గొన్నారు

## కెసిఆర్ భూములపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలి

## హరీష్ రావు ఆస్తుల మీద విచారణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించాలి

### సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ. సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సెప్టెంబర్ 16 చిన్నకోడూరు:కెసిఆర్ భూములపై విచారణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆదేశించడం హర్షించదగ్గది అని కెసిఆర్ వందల ఎకరాల భూములపై అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలి అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ గారు పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ గారు అన్నారు. సిద్ధిపేట లో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ గారు పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ గారు మాట్లాడుతూ 22ఏళ్లు పై బిఆరెస్ నాయకులు అబద్ధం మాటలు మాట్లాడుతూ ప్రభుత్వంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై తప్పుడు ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అని అన్నారు. 22ఏళ్లు మీద బిఆరెస్ నాయకులు చేస్తున్న అబద్ధం మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు అని అన్నారు. దళితులకు 3 ఎకరాలు ఇస్తాం అని చెప్పి కెసిఆర్ మోసం చేశారు అని 10 సంవత్సరాలలో దళితులకు 3 ఇకారాలు కాదుకదా 1 ఎకరం ఇవ్వలేదు అని 10 సంవత్సరాలలో కెసిఆర్ కు అంత భూమి ఎక్కడిది అని అన్నారు. అన్ని వందల ఎకరాలు కెసిఆర్ ఎం వ్యాపారం చేసి కొన్నారో దమ్ముంటే ప్రజలకు వివరించాలి అని అన్నారు. ఉద్యమం పేరుతో ముఖ్యమంత్రి అయిన తరువాత కెసిఆర్ వందల ఎకరాలు ఎలా సంపాదించారు అని ప్రశ్నించారు. కెసిఆర్ కుటుంబసభ్యులు ఏమెల్యే హరీష్ రావు ఆస్తుల మీద విచారణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆదేశించాలి అని అన్నరు. ప్రభుత్వ భూమి ఉంటే వాటిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలి అని అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఎర్రావల్లిలో భూ యజమానులను బెదిరించి రిజిస్ట్రేషన్ చేయించుకుంటే వాటిని తిరిగి భూమి యజమానులకు అప్పగించాలి అని అన్నారు. కెసిఆర్ అక్రమంగా ఆస్తులు కొడగట్టితే వాటిని నిరుపేదలకు పంచి పెట్టాలి అని అన్నారు. అధికారం ఉంది అని కెసిఆర్ 10 సంవత్సరాలు లక్ష కోట్లు దోచుకున్నారు అని అన్నారు. 10 సంవత్సరాలు అక్రమంగా దోచుకున్న సొమ్మును నయా పైసాతో సహా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కక్కిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి దాసం అంజయ్య కలీముద్దీన్ బర్మా రాజేంద్రన్ గయాజుద్దీన్ వహాబ్ రషద్ సంతోషి విజయ్ డానియల్ సీత బాలు. వంశీ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించాలి

## భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్



మన ప్రజాప్రతినిధి/ మనకొండూరు తేదీ 16 సెప్టెంబర్ :ఇల్లంతకుంట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విమోచనాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు మొక్కుబడిగా మాత్రమే జి ఓ విడుదల చేశారని అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించే పరిస్థితి చూస్తే చాలా బాధాకరంగా ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో లాంచనంగా ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. తెలంగాణ ప్రజలకు తెలంగాణ విమోచన దినోత్సవం రాక్షస నిరంకుశ నిజాం ప్రభుత్వం నుండి విముక్తి జరిగిన దినమని గుర్తు చేశారు. రాక్షస కోరల నుండి బయట పడ్డ తెలంగాణ ప్రజలు ఈ శుభ దినాన్ని అత్యంత ఉత్సాహంతో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ చింతలపల్లి తిరుపతిరెడ్డి మండల కార్యవర్గ సభ్యులు గూడెల్లి భాస్కర్ మరియు ఉప సర్పంచ్ కొట్టే తిరుపతి పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు, మాదకద్రవ్యాల నిర్మూలనపై చేగుంటలో విస్తృత అవగాహన సదస్సు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట సెప్టెంబర్ 16: చేగుంట మండలం, బాల్యవివాహాల నిర్మూలన, మత్తుపదార్థాల (డ్రగ్స్) నియంత్రణే ధ్యేయంగా చేగుంట పట్టణ కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద . జిల్లా మహిళా సాధికారిక కేంద్రం, మహిళా శిశు సంక్షేమ శాఖ మెదక్ జిల్లా, 'బేటి బచావో - బేటి పడావో' కార్యక్రమంలో భాగంగా స్థానిక గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కళాబృందం ప్రదర్శనలు ద్వారా బాల్యవివాహాల వల్ల ఆడపిల్లల భవిష్యత్తు ఎలా దెబ్బతింటుందో, వాటిని నిరోధించాల్సిన బాధ్యత సమాజంపై ఎలా ఉందో కళాకారులు పాటలు, నాటికల ద్వారా వివరించారు. అలాగే యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, మత్తులో ప్రమాదాల బారిన పడటం వంటి చర్యలను మానుకోవాలని సూచించారు. సమాజం అంతా ఏకమై డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేగుంట గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, స్థానిక అంగన్‌వాడీ టీచర్లు రేణుక పద్మ శ్రీవాణి సువర్ణ, స్వర్ణలత, సుగుణ తదితరులు గ్రామపంచాయతీ సిబ్బంది, కళాబృందం సభ్యులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్రీడలు విద్యార్థులకు శారీరక మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని ఎంఈఓ వెంకటేశం




మొగుడంపల్లి రిపోర్ట్ సెప్టెంబర్ 16 //(మన ప్రజా ప్రతి నిధి ):సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండల్ సెప్టెంబర్ 15వ తేదీ మండలంలోని ధనశ్రీ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలను మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశం ప్రారంభించారు ఈ సందర్భంగా స్థానిక ఎంఈఓ వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు క్రీడల్లో ప్రతిభ కనబరిచిన జిల్లా. రాష్ట్ర. జాతీయ.స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం నాయకత్వం లక్షణాలను పెంపొందిస్తాయని ఆయన తెలిపారు ఈ ఆట పోటీల్లో కబడ్డీ. వాలీబాల్. కోకో. తదితర క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన పాఠశాలలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ కుమార్ మొగుడంపల్లి పిటి శోభా. గ్రామ పెద్దలు చంద్రమౌళి ప్రతాప్ కుల్కరిణి. మల్లికార్జున్. సంతోష్ కుమార్ వివిధ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు ఉపాధ్యాయులు క్రీడాకారులు తదితరులు పాల్గొనడం జరిగింది